ఈ వారం 'సరసం'

# పరాధీనుడు

పొన్నాడ సత్యప్రకాశరావు

సాయంత్రం ఆరు కావస్తోంది.

కొద్దిగా బజారుపని ఉండటంతో బ్యాంక్ నుంచి తిన్నగా బీసెంట్‌రోడ్‌కి వెళ్ళాను.

బీసెంట్‌రోడ్‌లో ఒకవైపున సరోజ, శేఖరులు కనిపించారు. చేతిలో చేయి వేసుకొని నడుస్తూ...కొత్తగా పెళ్ళయిన జంట. ..శేఖరు నన్ను చూడలేదు. సరోజ నన్ను చూసింది...చూసి సిగ్గుపడుతూ శేఖరు చేతిలోంచి తనచేతిని తీసేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. కాని నన్ను చూడని శేఖర్ ఆమె చేతిని వదలటంలేదు. వాళ్ళకి ఎదురుపడి ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక నేనే ప్రక్కరోడ్డులోకి మళ్ళాను.

చికాకుగా ఉన్న మనసుకి సరోజ పడిన అతిచక్కని ఇబ్బంది ఎంతో ఉల్లాసాన్ని ఇచ్చింది.

వారిది ప్రేమవివాహం. నాకు వారి రెండు కుటుంబాలతోనూ నాకు పరిచయం ఉంది. వారి ప్రేమను పెద్దలు ముందుగా అంగీకరించలేదు. శేఖరు నన్ను ఆశ్రయించాడు. నేను కలుగచేసుకొని పెద్దలను అతికష్టం మీద ఒప్పించి వారి వివాహం జరుగటానికి కారణమయ్యాను. అందుకే శేఖరు, సరోజలకు నేనంటే చాలా అభిమానం, గౌరవం. అయితే వారి పెద్దలకు నేనంటే ముందు ఉన్న ఇష్టం కాస్తాపోయింది.

వారి వివాహవిషయంలో నేను కలుగచేసుకోవటం గొడవపడటం, ఆఖరున సాధించినా నాభార్యకు ఇష్టంలేదు.

"ఎందుకొచ్చిన గొడవ మీకు. మీరంటే ఇదివరకుఉన్న ఇది కాస్తాపోయింది. శేఖరు చెల్లి పెళ్ళికి వాళ్ళ నాన్న మనకు శుభలేఖ కూడా ఇవ్వలేదు." అంటూ ఇతరుల విషయాల్లో కలుగచేసుకోవద్దనేది.

నేనూ! కలుగచేసుకోకపోయేవాడినే అది ప్రేమవిషయం కాకపోయినట్లయితే శేఖర్, సరోజల ప్రేమ నాకు ఋజువుగా తెలుసు. పెద్దలకు చూచాయిగా తెలుసు. ఇద్దరికి వేరే సంబంధాలు చూడటం మొదలుపెట్టేసరికి బయటపడ్డారు. శేఖరు నన్ను సలహా అడిగాడు. నేను శేఖరుతోను, సరోజతోనూ విడివిడిగా మాట్లాడి వారి ప్రేమని మరోసారి కన్ఫర్మ్ చేసుకొని నా ప్రయత్నం నేను చేసాను. వాళ్ళిద్దరూ ఒకటయ్యారు. నాకు దగ్గరయ్యారు. వారి కుటుంబాలు నానుంచి వేరయ్యాయి.

అదివాకనవసరం. వారి ప్రేమ ఫలించింది.

అందులో నా పాత్ర ఉంది. నాకది చాలు.

ఎందుకంటే ప్రేమ గురించి కేవలం పెళ్ళిచేసుకొన్నవాడికి తెలియదు. ప్రేమించినవాడికి కొంచెం తెలుస్తుంది. ప్రేమను పొందలేనివాడికి అందరికన్నా ఎక్కువగా తెలుస్తుంది.

* * *

ఇలా ఆలోచిస్తూనే ఇంటికి చేరుకొన్నాను. పిల్లలచేత హోంవర్క్ చేయిస్తోంది సుమతి. స్నానంచేసి వచ్చేసరికి కాఫీ అందిస్తూ "వీళ్ళ సంగతి చూడండి కాస్త. ఆ పుస్తకాలు పట్టుకు కూర్చోక...పనిమనిషి రాలేదు. నాకు బోలెడు పనుంది." అని వంటగదిలోకి వెళ్ళింది.

ఇంతలో తలుపు చప్పడయ్యింది.

తలుపు తీసిన బుజ్జిగాడు "అమ్మా ఎదురింటి ఆంటీ పిలుస్తున్నారే" అనటంతో సుమతి బయటకు వెళ్ళింది. ఎదుటి వాటా పదిహేనురోజులుగా ఖాళీగా ఉంది. ఎవరో దిగినట్లున్నారు. తలుపు ఓరగా వేసి ఉండటంతో వచ్చింది ఎవరో తెలియటంలేదు. పిల్లలచేత హోంవర్క్ చేయిస్తూ ఉలిక్కిపడ్డాను. మాటలు సరిగ్గావినబడకపోయినా నవ్వు స్పష్టంగా వినిపిస్తోంది. ఆ ఎదురింటావిడది కావొచ్చు. పుస్తకాలలో తలదూర్చానేకాని చెవులను గుమ్మంవైపే పడేశాను. మళ్ళీ నవ్వు.

ఆ నవ్వు...అదే నవ్వు...

గుండె పొరలలో ఏదో కదలిక

సిక్త్‌సెన్స్ ఆ నవ్వు ఆ నవ్వు నేను పోగొట్టుకొన్న నవ్వేనంటోంది. ఒక్కసారి బయటకు వెళ్ళి సుమతితో మాట్లాడుతున్నదెవ్వరో చూసి తేల్చుకోవాలనిపించింది. నిగ్రహించుకున్నాను. మరో పది నిముషాల తరువాత సుమతి లోపలికొచ్చింది.

"ఎవరోయ్. క్రొత్త గొంతు...?"ఉండబట్టలేక అడిగేసాను.

"ఆ మీకు పాత గొంతులు కూడా తెలుసా. ఎదురింటి వాటాలోకి ప్రొద్దునే దిగారు. చాలా కలివిడి మనిషి. ఒక్క పూటలోనే చేరువైపోయారు. టి.వి.లో చెప్పిన స్వీటు చేశారుట. ఎలా ఉందో చూడమన్నారు."అంది స్వీటు ప్లేటు అందిస్తూ.

"పేరేంటీ." నా ఆదుర్దానాది.

కొంచెం ఆశ్చర్యంగా చూసింది సుమతి. ఏమో ఇంకా కనుక్కోలేదు. కాని బ్యాంక్‌లో జాబు చేస్తున్నారు. ఆయనా బ్యాంకే. అయినా ఏమిటీ సంగతి. ఎప్పుడులేనిది ఇన్ని ఆరాలు తీస్తున్నారు అని కిచేన్‌లోకి వెళ్ళింది.

నిజమే. నా నవ్వును పోగొట్టుకున్నాక సుమతిని కట్టుకున్నాక మరో ఆడదాని వంక కన్నెత్తి చూడలేదు. అసలు మా అపార్ట్‌మెంట్‌లో ఎవరెవరుంటున్నారో కూడా తెలియదు నాకు.

"డాడీ! ఇది కరెక్టేనా?" బుజ్జిగాడు నన్ను మళ్ళీ ఈ లోకంలోకి తీసుకొచ్చాడు. వాడి సంగతి చూసి బెడ్‌రూంలోకి నడిచాను. కిటికి కర్టెన్ తొలగించి చూశా. మా బెడ్‌రూం ఎదురుగుండా వాళ్ళ బెడ్‌రూం ఉంటుంది. కిటికీలు తెరచేఉన్నాయి. ఆరోజే దిగారేమో ఇంకా కర్టెన్స్ కట్టినట్లులేదు. అటు ఇటు తిరిగినప్పుడు కనబడకపోతారా అనుకుని పిల్లలకి పాఠాలు చెబుతూ కిటికీమీదే ఓ కన్నేసి ఉంచా. ఒకటి రెండుసార్లు ఆమె అటు ఇటు తిరిగారుగాని సరిగ్గా చూడటంపడలేదు. ఒకవైపు సుమతి వస్తుందేమోనని భయం. ఇంతలో ఆవిడ కర్టెన్స్ కట్టడానికే వచ్చారు. పరిశీలనగా చూశాను. ఏ మాత్రం సందేహంలేదు. నా అనుమానం నా సిక్త్‌సెన్స్ సరిగ్గానే ఊహించింది. ఆమె ప్రతిమే. నేను ఆశపడి ప్రేమించి పొందలేకపోయిన అందాల ప్రతిమ. ఇప్పుడు ఇలా "పరాధీన"గా నాముందు ప్రత్యక్షమవ్వటం నాకు సంతోషాన్ని, భాధని, ఆశ్చర్యాన్ని కలిగించింది. బహుశా ఆమెకి నేను తన ఎదురుగానే ఉన్నానన్న సంగతి తెలునుండదు. ఊహించని పరిస్థితికి ఏం చెయ్యాలో తెలియని

మనసు గతంలోకి పరిగెట్టింది.

* * *

అది నేను హైదరాబాద్‌లో కొత్తగా ఉద్యోగంలోకి చేరిన రోజులు. ఒకరోజు నేను సిటీబస్ కోసం వెయిట్‌చేస్తుంటే నాకు  కొద్ది దూరంలో నిలుచుంది ప్రతిమ. నాకు ఇంకా పెళ్ళికాలేదు. ఒకటి రెండు పెళ్ళి చూపులకు వెళ్ళాను. కానీ  ఎవరూ నచ్చలేదు. 'అందం' కనబడితే కొందరిలా అల్లరిచేసే అవలక్షణాలు లేవు కాని దొంగ చూపులు చూడటంకద్దు. అది తప్పో, ఒప్పో అనవసరం. 'అందాన్ని నేను ఇబ్బందిపెట్టడంలేదు కదా' అని సమర్ధించుకుంటూ ప్రతిమను చూడసాగాను. ఎప్పుడు చూసినా అప్పుడే నిద్రలేచినట్లుంటే మత్తు కళ్ళు ఆమె స్వంతం. పెళ్ళి అయినట్లు లేదు. ఆ  కళ్ళు నావయితే ఎంత బాగుండును. ఇలా అనుకుంటుంటే నే వెళ్ళాల్సిన సిటీబస్ రావటం కనబడింది. ఆమెకూడా ఇదే  బస్సుఎక్కితే బాగుండును అనుకున్నాను. దేవతలు తథాస్తు అన్నట్లుగా ఆమెకూడా అదే బస్ ఎక్కింది.  ఆమె సీటు  దగ్గరగా నిలబడి ప్రయాణం చేస్తూ రోజుచూసే అవకాశం దొరికితే బాగుండుననుకున్నాను. తంతే బూరెల గంపలో  పడ్డట్టు ఆమె తిన్నగా మా బ్యాంక్‌కే వచ్చి జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వడం ఎప్పుడోగాని గుడికెళ్ళే అలవాటులేని నన్ను  వారం వారం గుడికెళ్ళేటట్టు చేసింది.  కారణం ప్రతి శనివారం ప్రతిమ బ్యాంక్‌కి వచ్చే ముందు ఆంజనేయస్వామి  గుడికి వెళ్ళి బస్‌స్టాప్‌కి వచ్చేది.  నేనూ అలాగే చెయ్యసాగాను. అక్కడ కళ్ళతో పలకరింపులు మొదలయ్యాయి. ఒకరోజు "మీకు భక్తి ఎక్కువేననుకుంటా" అంది తనే చొరవగా. భక్తి మీ మీదే అనుకుని బుర్రని అనేక కోణాలలో ఊపాను  ఆ  పలకరింపుకే  పొంగిపోతూ.  గుడినుంచి  బస్‌స్టాప్  వరకు మాట్లాడుకుంటూ వచ్చే వాళ్ళం. నదిమీద ప్రయాణించేటప్పుడు ఆ చల్లని గాలి ఎంత హాయిని కలిగిస్తుందో అంతకన్నా ఎక్కువ అనుభూతిని ఆమె నవ్వు  ఇచ్చేది. ఆ నవ్వుల పువ్వుల గుబాళింపులుంటే చాలు జీవితంలో, ఎన్ని ఒడుదుడుకులనయినా తట్టుకోవచ్చనిపించేది. చూస్తుండగానే మూడు



నెలలు గడిచాయి. మరికొంచెం దగ్గిరయ్యాం. అభిరుచులు కలిసాయి. ఒకరోజు ధైర్యం చేసి మదిలోని మాటను బైటపెట్టాను. విన్నంతనే సిగ్గుతో వాలిపోయిన కళ్ళు నా బి.పిని తగ్గించాయి. మనసులు విప్పకుని తరువాత గుడిమంటపం మీద మౌనంగా ఎంతసేపు కూర్చున్నామో తెలియదు. గుడి కట్టేస్తున్నానని పూజారి కేకతో ఈ లోకంలోకి వచ్చాం. నిజానికి ఆరోజు చాలా తక్కువ మాట్లాడుకున్నాం. ఒక్కోసారి మౌనం చాలా చక్కగా ఎక్కువగా మాట్లాడుతుంది. ఆ తరువాత ఇందిరాపార్క్‌లో ఎన్నో సాయంత్రాలు గడిపాం. అయితే హద్దులు చెరపలేదు. ఆమెకి పెళ్ళికావలసిన అక్క ఉంది. కట్నం దగ్గరే సంబంధాలు పోతున్నాయట. వాళ్ళంత స్థితిమంతులు కాదు. వాళ్ళ నాన్నగారు ఓ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో మేనేజర్. ఇంకా ఆమెకి ఇద్దరు చెల్లెళ్ళు. మా వాళ్ళు అప్పట్లోనే నాకు 'అరలకారం' రేటుగా పట్టుకున్నారని తెలుసు. ఆ విషయం తెలిసిన ప్రతిమ ఓసారి అడిగింది.

"అరలకారం మా వాళ్ళు ఇచ్చుకోలేరు బాబు. మరెవరినయినా చూసుకోండి. అయినా అరలకారం పుచ్చుకుని అమ్మాయికి ఏంపెడతారు?"

"అరలకారం ఇవ్వకపోయినా ఈ బొమ్మనే చేసుకుని ఒకటి చేయిద్దామను కుంటున్నాను."

"ఏమిటో.ఆది"

"సిగ్గుబిళ్ళ"

"ఛీ. పాడు"

"నిజం ప్రతిమా. నీకోసం కట్నమేమిటి ప్రాణాలయినా వదులుకుంటాను."

"ప్రాణాలుంచుకుని పెళ్ళి చేసుకోండి చాలు"

"తప్పకుండా ప్రతిమనొదులుకుంటావా?"

"అబ్బ. ఏమిటబ్బా. ప్రతిమ గొప్పదనం"

"నాక్కావలసిన మూడూ ఉన్నాయి"

"మూడా!? ఏంటా మాటలు"

"మూడంటే. మోములో పసితనం. మేనులో ఆడతనం. మనసులో మంచితనం. ఆ మూడు కలసి నన్ను పిచ్చివాడిని చేస్తున్నాయి. అయినా పసిపిల్లలెలా ఉండాలి"

"చక్కగా బొద్దుగా బొట్టు కాటుకా పూలు పెట్టుకుని చక్కటి గౌను వేసుకుని"

ఆగాగు. లాస్ట్ ఐటమ్ గౌను నాకిష్టంలేదు. మంచి గౌను వేస్తే పిల్లలు మాపేసుకుంటారు. కాబట్టి నా బేబికి గౌనువద్దు." నేను చేయించిన సిగ్గుబిళ్ళను పెట్టుకుంటే చాలు." మైడియర్ బేబీ ఉమెన్.

"బాబోయ్! వాతావరణం బాగోలేదు. నే వెడతానుబాబు"

"నిజమే. పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. కాని అదుపులో ఉంది. తొందరగా తీరం దాటితే కొంత చల్లబడుతుంది." నేను మీ వాళ్ళతో మాట్లాడతాను.



## తల్లిపై సినిమా

మహేష్‌భట్ తన తల్లి జీవిత గాథను తెరపై ఎక్కించడానికి నిర్ణయించారు. భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మహేష్‌భట్ తల్లి ఇటీవలే మృతి చెందింది.

ఈ సినిమాకు 'షైరీన్' పేరును ముందుగా ఎంపిక చేసినప్పటికీ అనంతరం 'జఖయ్'గా నిర్ధారించారు. ఇందులో తన ల్లి నిజ తల్లి జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలను కొద్ది మార్పులతో తెరకెక్కిస్తున్నారు.

మహేష్‌భట్ కూతురు పూజాభట్ ఈ చిత్రంలో ప్రధాన భూమికను పోషిస్తోంది. అజయ్ దేవగన్, నాగార్జున, సోనాలి బింద్రే వంటి అనేక ప్రముఖ తారలు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

కనీసం 'టీ'కి పిలువు. నేను విషయం కదువుతాను. డిన్నర్ అయితే మరీ మంచిది.

"మేం పేదవాళ్ళం. మీ తాహతుకి తగ్గ పిండివంటలు చెయ్యలేం బాబూ!"

"అబ్బే నాదీ చాలా సాత్త్విక ఆహారం. పళ్ళు, పాలు చాలు"

"ఓ డజన్ యాపిల్స్ కావాలా. మేం కొనలేం బాబు"

"అబ్బే. డజన్ అక్కర్లేదు. పాలు, రెండంటే రెండు పళ్ళు చాలు అన్నాను. ఆమె ఎత్తైన ఎదకేసి చూస్తూ"

అర్థంచేసుకున్న ప్రతిమ బుగ్గలు సిమ్లా యాపిల్లయ్యాయి. "ఇంక వెడతాను. ఏదో బుద్దిమంతులు ఏమీ తెలియదు అనుకున్నాను కానీ అమ్మో!"

* * *

అలా సాగిన మా ప్రేమపాఠాలు అనూహ్యంగా ఆగిపోయాయి. ఆమె అక్క ఎవరితోనో లేచిపోయింది. అంతకుముందే ప్రతిమకి మరో బ్యాంక్‌జాబు వైజాగ్ బ్రాంచిలో వచ్చింది. నాకోసం అక్కడ చేరలేదు. కూతురు లేచిపోవటంతో అవమానం భరించలేక వాళ్ళనాన్నగారు వైజాగ్ ట్రాన్సఫర్ చేయించుకున్నారు. ప్రతిమ చేత రిజైన్ చేయించి వైజాగ్‌లో కొత్తజాబ్‌లో జాయిన్ చేసారు. ఇదంతా వారం రోజులలో జరిగిపోయింది. దురదృష్టవశాత్తూ ఆ టైంలో ఎల్.టి.సీ టూర్ వెళ్ళాను. తనని కలవమంటూ ప్రతిమనుంచి ఉత్తరం వచ్చింది. నేను ప్రతిమ విషయం మావాళ్ళతో చెప్పాను. వాళ్ళని ఒప్పించి ఆ శుభవార్తతో ప్రతిమను కలుద్దామని నా ఉద్దేశం. ఆ ప్రయత్నంలో కొంత టైం వృధా అయ్యింది. చేసుకుంటే ప్రతిమని లేదా బ్రహ్మచారిగానే ఉండిపోతానని మొండి పట్టుపడితే గానీ మావాళ్ళు కరుగలేదు. ప్రతిమకై కోటి ఆశలతో వైజాగ్ వెళ్ళాను.

కానీ సమయం మించిపోయింది. ఆమె వివాహం ఆమె బావతో నిశ్చయమైపోయింది. నా విషయం తెలిసిన ప్రతిమ వాళ్ళనాన్నగారు ఆమెను కలిసే అవకాశమే లేకుండా చేశారు. ఎంతకీ పెళ్ళికాని పెద్దకూతురు ఎవరినో ప్రేమించానంటూ లేచిపోయి, మోసపోయి మొహం చెలక ఆత్మహత్య చేసుకోవటంతో చాలా షాకు తిన్నారు. ప్రేమ అంటే మండిపడి మేనల్లుడితో ప్రతిమ వివాహాన్ని ఖరారు చేసారు. నేను ఎలాగో కష్టపడి ప్రతిమను రహస్యంగా కలిసాను. "ఎందుకు ఆలస్యం చేశావు. మీ వాళ్ళని ఒప్పించి వచ్చేసరికి ఇక్కడంతా నిశ్చయమైపోయింది."అంటూ ఏడుస్తూ చెప్పింది. "ఇప్పటికయినా మించిపోయింది లేదు నాతోవచ్చేయ్"అన్నాను. "ఇప్పటికే మా అక్క చేసిన దానికి కృంగిపోతున్నారు. నేను అదేదారి పడితే మావాళ్ళు బ్రతకరని ముందే చెప్పారు. నాకింకా ఇద్దరు చెల్లెళ్ళున్నారు. నువ్వు కనీసం పదిరోజులు ముందు వచ్చినా బాగుండేది. నిన్ను నేను శంకించటంలేదు. ఇక్కడి పరిస్థితులు నీకు తెలినుండకపోవచ్చు. ప్రేమలో ముఖ్యంగా ధైర్యం ఉండాలి. అదనరైన సమయంలో చొరవను ప్రదర్శించగలిగితే ఎవరేమనుకున్నా ప్రేమ ఫలిస్తుంది. లేకపోతే ఇంతే. నన్ను మర్చిపో"అనేసింది ఏడుస్తూ.

* * *

అలా పదిహేను సంవత్సరముల క్రితం విడిపోయిన ప్రతిమ మరల ఇలా ఎదురుపడుతుంది. "భోజనానికి లేవండి" సుమతి పిలువు ఆలోచనలనాపింది. రాత్రి పదిదాటాక పనులన్నీ ముగించుకుని బెడ్‌రూంలో కొచ్చింది సుమతి. ప్రతిమ విడిపోయిన సంవత్సరము తరువాత తల్లితండ్రుల పోరు పడలేక అన్యమనస్కంగానే సుమతిని చేసుకున్నాను. అయితే తొలివలపు తియ్యదనాన్ని రుచి చూపించటం వలన ప్రతిమని మరచిపోలేకపోతున్నాను కాని సుమతితో సంసారం సజావుగానే సాగుతుంది. ప్రతిమ విషయం సుమతికి చెప్పలేదు. "ఏమిటి? ఆదోలాడున్నారివాళ"లైటు తీసేసి ప్రక్కకు చేరుతూ అడిగింది సుమతి. సుమతిని పరిశీలనగా చూశాను. నేను మామూలుగానే ఉన్నాననిపించుకోవటం కోసం మనసులోని అలజడిని కప్పిపుచ్చుకోవడం కోసం సుమతిని దగ్గరకు తీసుకున్నాను. ఇద్దరం ఒక్కటయ్యాం.

నా మనసులో ప్రతిమ రూపం మొదలయ్యింది. నలభైయ్యేపడిలో పడినా

## మహిమ – ఘాయ్‌ల వివాదం

సుభాష్ ఘాయ్ వంటి సుప్రసిద్ధ నిర్మాతతో తలపడి చివరికి కోర్టులో కూడా విజయం సాధించి మహిమా చౌదరి వార్తలలో విశేష ప్రాముఖ్యాన్ని పొందింది.

నటి మహిమ చౌదరి సుభాష్ ఘాయ్‌తో అయిదు సంవత్సరాలకు అగ్రిమెంట్ కుదుర్చుకుని సంతకాలు కూడా చేసింది. అయితే సుభాష్ ఘాయ్‌కు మాట మాత్రంగా కూడా తెలపకుండా విదేశీ పర్యటనకు వెళ్ళిపోయింది. దీనితో ఒళ్ళు మండిన సుభాష్ ఘాయ్ కోర్టును ఆశ్రయించాడు.

సుభాష్ ఘాయ్ ఒప్పందం ప్రకారం మూడు సినిమాలలో మహిమా చౌదరి నటించవలసి ఉంది. అయితే 'తాల్' చిత్రంలో ఈ ఒప్పందానికి తిలోదకాలిచ్చి ఐశ్వర్యరాయ్‌ని బుక్ చేయడం జరిగిందని మహిమ ఆరోపిస్తోంది. పైగా ఒప్పందం 1995నాటికి చెందిన కాలం చెల్లిన స్టాంప్ పేపర్‌పై జరిగింది. అంతే కాకుండా ఈ ఒప్పందానికి సంబంధించి సాక్షులు కూడా లేక పోవడం గమనార్హం. కంపెనీ పేరు పై కాకుండా సుభాష్ ఘాయ్ వ్యక్తిగత హోదాతో ఒప్పందం జరిగింది. ఇటువంటి అనేక కారణాలతో మహిమ చౌదరి కోర్టు నుంచి శిక్ష పడకుండా తప్పించుకోగలిగింది.



---

ప్రతిమ అందం చెక్కుచెదరలేదు. పైగా క్రొత్తవన్నేలు సంతరించుకుంది. కొద్దిగా లావెక్కినా పరిపూర్ణప్రౌఢలా చాలా బాగుంది. అసలు అందం ప్రౌఢల్లోనే ఉంటుందేమో. కన్నెపిల్లలది బహుశా వయసుతాలుకా అందం మాత్రమే. భర్తతో పిల్లలతో సుఖంగా సంసారం గడుపుతున్న తృప్తి, మాతృత్వం తాలూకా గర్వం ప్రౌఢలకు ఓ వింత శోభనిస్తుందేమో. కర్టెన్ తగిలించటానికి రెండు చేతులనూపైకి ఎత్తిన ప్రతిమను చూశాను ఇందాక. చారు వృత్త పయోధధరాలు, ప్రబంధాలు గుర్తుకు వచ్చాయి. బాహుమూలల్లోని చెమట జాకెట్ మూలలను తడిపేస్తూ గొంతు తడినార్పేసింది. ఆ వయసుకి చాలా మందిలో ఎదనిండుగానే ఉన్నా బానపొట్టలతో ఆ భంగిమలో మర్చిపోతే బాగుండుననిపిస్తారు. కానీ ప్రతిమ చిన్నపొట్ట, నడుంమీద ఒకే ఒక చక్కని మడత. ఓ రససామ్రాజ్యం వెలసిందక్కడ. బెడ్‌మీద సుమతితో ఉన్నప్పుడు ప్రతిమ మనసులోకి రావటం క్రొత్తకాకపోయినా నేటి రూపం ప్రభావం చాలా ఉధృతంగా ఉంది. "ఈ క్షణంలో నీభార్య మనసులో నీవే ఉన్నావ"? అంతరాత్మ ప్రశ్న మింగుడు పడలేదు.

ఆ మర్నాడు ఎందుకోసమో మా ఇంటి తలుపు తట్టిన ప్రతిమ తలుపు తీసిన నన్ను చూసి అవాక్కయిపోయింది. ఆ కళ్ళల్లో ఆనందం ఆశ్చర్యం ఆవేదన.

ఇద్దరిని ఒకరికొకరిని పరిచయం చేసింది సుమతి. సుమతి లోపలికెళ్ళాక "గుర్తున్నానా?"అడిగింది ప్రతిమ.

"అసలు మరచిపోతే కదా" నా జవాబుకు ఆ కళ్ళలోనీళ్ళు.

* * *

అతి తక్కువ సమయంలోనే ప్రతిమ, సుమతి మంచి స్నేహితురాళ్ళయిపోయారు. ప్రతిమ భర్త మంచివాడే. ఆమెతో ఎక్కువగా మాట్లాడే అవకాశం రాకపోయినా రెండు కుటుంబాలు స్నేహబంధంతో దగ్గరయ్యాయి. పిల్లలయితే మరీను. మేము మా గతాన్ని బయటపెట్టలేదు. కూడదు కూడా. ఓరోజు సుమతి వాళ్ళ నాన్నగారికి బాగోలేదని ఉత్తరం రాగానే పిల్లలని తీసుకుని హైదరాబాద్ వెళ్ళింది. వెడుతూ ప్రతిమతో "ఈయనేకేమి తెలియదు. హోటల్ తిండిపడదు. వండుకుంటారు. అన్నయ్యగారిని కాస్త చూస్తూ ఉండండి." అనడం గుండెని తూట్లు పొడిచింది.

ఆరోజు సాయంత్రం ఇంటికి వస్తూఉంటే ప్రతిమభర్త పిల్లలను తీసుకుని సినిమాకు వెడుతూ కనిపించారు. బిపి పెరిగిపోయింది ఒక్కసారిగా. ఇంట్లో సుమతిలేదు. ప్రతిమ ఒంటరిగా ఉంటుంది. మంచి అవకాశం. ఆమెతో మాట్లాడాలి అనుకుంటూ నా లాక్ తీసుకుని లోనికి వెళ్ళిన పదినిముషాలలో తనే వచ్చింది కాఫీకప్పుతో. అదే నవ్వుతో వణుకుతున్న చేతులతో కాఫీని తాగుతున్నంతసేపు పిచ్చాపాటి మాట్లాడుతూనే ఉంది. పాత విషయం ఎత్తటంలేదు. నేనే చొరవ చెయ్యాలి. కాఫీ కప్పును తీసుకుని 'కూర పంపిస్తాను' అనేసి వెళ్ళబోతుంటే ప్రతిమకు అడ్డుగా నిలబడి తలుపు వేసేసాను. కొంచెం తెల్లబోయినా మళ్ళీ అదే నవ్వు. ఏమిటా ధైర్యం అన్నట్టు.

ప్రతిమా నిన్ను నేను కావాలని పోగొట్టుకోలేదు. మా వాళ్ళతో ఘర్షణవలన లేటయ్యింది. అందుకు గాను నాకు జరిగిన నష్టానికి నేనంత బాధపడుతున్నానో ఈ గుండెనడుగు చెబుతుంది. సుమతితో కాపురం చేస్తున్నా నా ఊహల్లో నువ్వేఉన్నావు. మనం ఎన్ని కలలుకన్నాం? బహుశ అప్పుడు చిన్నచూపు చూసిన దేవుడు ఇప్పడిలా కలిపాడేమో. కొన్ని కలలైనా నిజం చేసకోమని అన్నా.

"అంటే" ప్రతిమలో నవ్వు మాయమవుతుంది.

"అపార్థం చేసుకోకు. కనీసం నీ గుండెలలో తలదాచుకుని గుండె బరువుదించుకోనివ్వవా? కొన్ని అనుభూతులనైనా మిగల్చవా"

ప్రతిమ చూసిన చూపుకి మాటరాలేదు. తల తిప్పకున్నాను. "చూశావా నీ మనసుకి తెలుసు నీకోరిక తప్పని. ఏ. అనుభూతులు కావాలి నీకు అక్కున చేర్చకుంటే అంతటితో ఆగుతుందా. ఇప్పడు మనం పరాధీనులం. సుమతి వెడుతూ అన్నయ్యగారిని జాగ్రత్తగా చూడమని చెప్పింది. పెళ్ళికాక ముందే ఎంతో నిగ్రహాన్ని ప్రదర్శించావు. ఏ నమ్మకంతో అయితే కన్నెగా నేను నీవెంట పార్కులకు వచ్చానో అదే నమ్మకంతో అదే ధైర్యంతో ఇప్పడు వేరొకరి భార్యనయినా నీ ఇంటికి వచ్చాను ఎవరూ లేరని తెలిసికూడా. నీకు ఈశరీరం కావాలా నీకు. ఇప్పడు నువ్వు నన్ను ఏంచేసినా నేనుగోల చెయ్యను సుమతి కోసం నీ గౌరవం కోసం. అయితే ఇన్నాళ్ళ నామదిలో దాసుకున్న నీ జ్ఞాపకాన్ని తుడిపేస్తాను. యస్...నేనూ నిన్ను మర్చిపోలేదు. నీ ప్రేమని శంకించలేదు. నువ్వు మోసం చెయ్యలేదు. జస్ట్ విధి వక్రించింది అంతే. ఆవేశంలో ఉన్నావు. నీ మానసిక స్థితిని అర్థంచేసుకోగలను. మనం ముందు స్నేహితులం తరువాత ప్రేమికులం. ఆలుమగలం కావాలనుకున్నాం. అప్పడు ఒకటి చెయ్యని భగవంతుడు ఇప్పడు ఒకచోట గడిపే అవకాశం ఇచ్చాడంటే మన స్నేహబంధాన్ని కొనసాగించమనే కాని అక్రమసంబంధం పెట్టుకొమ్మని కాదు. అసలు ఏజ్‌య్ మేటర్ ఆఫ్ ఫ్యాక్ట్ స్నేహబంధం కూడా కొనసాగించడం కష్టం. కనీసం మనసు విప్పి మాట్లాడుకున్నా ఒక అనుభూతి మిగులుతుంది కాదనను. ఆ అనుభూతిలో లోకానికి 'బూతే' కనిపిస్తుంది. అయినా సుమతి మంచిపిల్ల. ఆమెకి అన్యాయం చెయ్యకు. నన్ను గౌరవంగా వెళ్ళనీ ప్లీజ్".

ఒక్కసారి తలవిదిలించుకుని 'సారీ ప్రతిమా' అని ఏదోచెప్పబోయాను. కానీ గొంతు పెగల్లేదు. అడ్డుతొలగి కుర్చీలో కూలబడ్డాను.

తను గుమ్మంవైపు నడిచింది. నేను బాధగా కళ్ళుమూసుకున్నాను.

ఒక్క క్షణం తరువాత తలపై చల్లని స్పర్శ.

కళ్ళు తెరచి చూశాను. నీళ్ళు నిండిన కళ్ళతో ప్రతిమ.

తన చేత్తో నాతల నిమురుతూ 'నీ ప్రేమని పొందనందుకు నాకు బాధలేదు. నువ్వు మంచివాడివి. మంచి ప్రేమికుడివి. అయితే మంచి స్నేహితుడిగా మిగిలిపో' అని నుదుటి మీద ముద్దుపెట్టుకుని వెళ్ళిపోయింది.

ఈ జన్మకీ అనుభూతి చాలు.